# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 88 EDITOR:CHERUKU UPENDAR, DATE : WEDNESDAY 02 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 88 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : బుధవారం 02 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


## అర్ధరాత్రి మార్కెట్ లో రాహుల్



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ మధ్య కాలంలో సాధారణ ప్రజానీకంతో కలిసి వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న విషయం చూస్తున్నాం. కొద్దిరోజుల క్రితం ట్రక్‌డ్రైవర్ల సమస్యలను

మిగతా 2లో...

### 6న తెలంగాణకు

## ప్రధాని మోదీ

### 21 అమృత్ భారత్ స్టేషన్లకు శంకుస్థాపన..



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

దేశంలో రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణీకుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలతో ఆధునీకరించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను గుర్తించి వీటిని సంపూర్ణంగా ఆధునీకరించాలని నిర్ణయించారు. ఇందులో మొదటి విడతగా తెలంగాణ నుంచి 21 స్టేషన్లకు సంబంధించిన పనులు ఆగస్టు 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి.

మిగతా 2లో...



## అందుబాటులో.. అత్యాధునికం

### అంబులెన్సులను ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో మరిన్ని అంబులెన్స్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వాటిని సీఎం కేసీఆర్ జెండా ఊపి నెక్లస్ రోడ్డులోప్రారంభించారు. వీటిలో రెగ్యులర్ అంబులెన్స్‌లు 204 ఉంటే... అమ్మఒడి వాహనాలు 228 ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు 75 లక్ష జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేదని ఇప్పుడు దాన్ని 75వేలకు తగ్గించినట్టు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అంటే ప్రస్తుతం తెలంగాణలో 75 మంది జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటు ఉందన్నారు. 2014 లో 321 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటే ఇప్పుడు దాని సంఖ్యను 455కు పెంచినట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు రెస్పాన్స్ టైం 30 నిమిషాలు అంటే... ఫోన్ చేసిన తర్వాత 108 అంబులెన్స్ కాల్ చేసిన స్థలానికి చేరుకున్న టైం అన్నమాట. ఇప్పు?డు దాన్ని 15 నిముషాలకు తీసుకొచ్చినట్టు

మిగతా 2లో...

### ఐదో దశ దాటేసిన

## చంద్రయాన్




బెంగళూరు- ప్రభాత సూర్యుడు

చంద్రయాన్?-3 ఇప్పుడు ఎక్కడుంది? అన్న విషయంపై ఇస్రో తాజాగా ఓ కీలక అప్డేట్? ఇచ్చింది. భూమి కక్ష్యను వీడి, చంద్రుడివైపు ప్రయాణాన్ని మొదలుపెట్టిందని స్పష్టం చేసింది. చంద్రయాన్?-3పై మరో

మిగతా 2లో...

## ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కే తారకరామారావు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు నాయకత్వంలో నిన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజానుకూల నిర్ణయాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లేలా ప్రయత్నించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జనరల్ సెక్రటరీలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఒక టెలికాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహిం చారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వము కూడా గతంలో ఎన్నడు తీసుకొని విధంగా ఉద్యోగుల పట్ల ఎంతో ఔదార్యంతో తీససుకున్న నిర్ణయాన్ని ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని కేటీఆర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. తాజాగా 21 వేల మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మానవీయతను చాటుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా ఆర్టీసీ ఉద్యోగులందర్నీ ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న మానవీయతను చాటి

మిగతా 3లో...

### నేను ఎవరికీ

## వ్యతిరేకం కాదు

### పెండింగ్ బిల్లుల వ్యవహారంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో పెండింగ్ బిల్లుల వ్యవహారంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య గత కొద్దిరోజులుగా విభేదాలు నడుస్తూనే ఉన్నాయి. పలు బిల్లులను గవర్నర్ పాస్ చేయలేదని తెలంగాణ సర్కార్ ఏకంగా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. మొత్తం 10 బిల్లులకు గాను.. మూడింటికి గవర్నర్

మిగతా 2లో...

### అవిశ్వాస తీర్మానంపై

## 8న చర్చ, 10న ప్రధాని సమాధానం



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణలపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని పార్లమెంట్ వచ్చే వారం చర్చించబోతుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు లోక్‌సభలో చర్చ జరుగుతుందని, ఆగస్టు 10న అవిశ్వాస తీర్మానానికి ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెబుతారని అధికార వర్గాలు తెలిపాయి.జులై 20న వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పార్లమెంటు ఉభయ సభల్లో నిరంతర గందరగోళం జరుగుతోంది. దీనికి ప్రధాన కారణం మణిపూర్‌లోని హింసాకాండనే. మణిపూర్ పరిస్థితిపై చర్చకు హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తారని ప్రభుత్వం చెప్పినప్పటికీ..

మిగతా 2లో...

## 43 వేల మంది సిబ్బందికి దక్కిన గౌరవం

### కేసీఆర్ ఎంతో గొప్ప మనస్సున్న ముఖ్యమంత్రి : ఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఆర్టీసి రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడంపై టిఎస్ ఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి స్పందించారు. సీఎం కేసీఆర్ ఎంతో గొప్ప మనస్సని, ఎప్పట్నుంచి బాధల్లో, కష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు ఆయన గొప్ప వరం అందించారని పొగడ్తలతో వర్షం కురింపించారు. ఇన్నాళ్ల ఉద్యోగుల కష్టాలన్నీ ఒకేసారి పోగొట్టారని తెలిపారు బాజిరెడ్డి.కేబినెట్ సమావేశం తరువాత బాజిరెడ్డి మీడియాతో మాట్లడుతూ గత కొంతకాలంగా ఆర్టీసీ కార్మికులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారన్నారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినా సొంత రాష్ట్రంలో సముచిత స్థానం దక్కలేదని అన్నారు. ఏపీలో ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఉన్నారనే భావన వారిలో ఉండేదని గుర్తు చేశారు. ఇవాళ కేసీఆర్ ముందు రెండు డిమాండ్లను తాను పెట్టానని, ఒకటి.. వెయ్యి కోట్ల నిధి గ్యారెంటీని కల్పిస్తే పీఎఫ్ చెల్లించి వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంచిగా దక్కేలా చూడాలని రెండు పీఆర్‌సీ చెల్లించాలని కోరామన్నారు. కానీ ఇవన్నీ తలకిందులు చేస్తూ కేసీఆర్ ఏకంగా కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో విలీనం చేయడంతో అందరి కోరిక నెరవేరిందని, ఇది ఎంతో పెద్ద మనస్సుతో ఆర్టీసీ ఉద్యోగులకు కేసీఆర్ ఇచ్చిన వరమని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 43వేల మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారని, మే మంతా ఎప్పటికీ ఆయన చేసిన మేలును మరిచిపోమన్నఆర్టీసి

మిగతా 2లో...

### షాపూర్ లో

## కూలిన భారీ క్రేన్

### 16 మంది మృతి



ముంబై- ప్రభాత సూర్యుడు

మహారాష్ట్రలో మంగళవారం ఉదయం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. థానేలోని షాపూర్?లో.. భారీ క్రేన్? (గర్డర్?) ఒక్కసారిగా కుప్పకూలి 16 మంది మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురు తీవ్రంగా

మిగతా 2లో...

## సంపాదకీయం

# పబ్లిక్ పల్స్ కోసం పడరాని పాట్లు

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ రాష్ట్రంలోని అన్ని పార్టీల్లో టెన్షన్ మొదలైంది. అధికారమే లక్ష్యంగా తమ భవిష్యత్‌ను మలచుకునేందుకు 'సర్వే'ల బాటపట్టాయి. జనం ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారు?, ఏ నాయకుడి మీద వ్యతిరేకత ఉన్నది?, ఏ నేతను చేర్చుకుంటే పార్టీకి లాభముంటది? అవతలి పార్టీల మైనస్ ఏంటీ?, ప్రజలు ఎలాంటి పథకాలు కోరుకుంటున్నారు?, ప్రస్తుతమున్న పథకాలపై వారి వైఖరి ఎలా ఉన్నది? లాంటి అనేక అంశాలపై రిపోర్టు తెప్పించుకుంటున్నాయి. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే మేనిఫెస్టోను తయారుచేసి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి రావాలని యత్నిస్తుండగా ఎంఐఎం పార్టీ సీట్ల సంఖ్యను పెంచుకునేందుకు ఆరాటపడుతున్నది. సీపీఎం, సీపీఐ, వైఎస్ఆర్టీపీ, శివసేన, ప్రజాశాంతిపార్టీ, ఆప్, బీఎస్పీ, తదితర పార్టీలు మనుగడకోసం అష్టకష్టాలు పడుతున్నాయి. తరచూ ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్నాయి. దాదాపు అన్ని పార్టీలు సర్వేలు చేయిస్తూ భవిష్యత్ ప్రణాళికలు రచిస్తున్నాయి. ప్రభుత్వం ఇంటెలిజెన్స్‌తో పాటు ప్రైవేటు ఏజెన్సీలతో సర్వేలు నిర్వహిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంతంగా సైతం సర్వేలు చేయిస్తున్నారు.

ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజానాడిని తెలుసుకునేందుకు సర్వేలను ముమ్మరం చేశాయి. సర్వే రిపోర్టుల ఆధారంగా ప్రజల్లోకి వెళ్తున్నాయి. ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలపైనా ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందనే వివరాలను సైతం సేకరిస్తున్నాయి. గ్రామస్థాయిలో బలమైన నాయకులను తమ పార్టీల్లో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తూనే తమ పార్టీ నుంచి నాయకులు ఇతర పార్టీల్లోకి జంప్ కాకుండా కట్టడి చర్యలు తీసుకుంటున్నాయి. పలువురికి ఆఫర్లు సైతం ప్రకటిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో తమపార్టే అధికారంలోకి వస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ సైతం ఆఫర్ ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో గ్రామస్థాయి నుంచి చేరికలు ఊపందుకున్నాయి. మరోవైపు సామాజిక వర్గాలపైనా పార్టీలు దృష్టిసారించాయి. ఎన్నికల నోటిఫికేషన్ ముందే కులాల వారీగా సమావేశాలు నిర్వహించి వారి ఓట్లు పడేలా చర్యలు తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకోసం గ్రామాల్లో ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. సీఎం, కేటీఆర్‌లు 12 బడాసంస్థల ద్వారా ఎవరికి వారు ప్రతీ మూ డు నెలలకోసారి సర్వే చేయిస్తున్నారు. వారిరువురి నివేదికల ను పరస్పరం బేరీజు వేసుకుంటున్నారు. ఢోకా లేదు అనుకు న్న ఎమ్మెల్యేలను పిలిచి సర్వే రిపోర్టులను వారికి చూపిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇబ్బందే? ఏ మాత్రం పనికిరారు అనుకున్న అభ్యర్థులకు సంబంధించి సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు మౌనంగా ఉంటున్నారు.

ఓపెన్‌గా ఉన్న విషయం చెప్పేస్తే పార్టీ ఫిరాయించే అవకాశం లేదా పార్టీ నిలబెట్టే అభ్యర్థిని ఓటమి పాలు చేసే అవకాశాలు ఉండడంతో అధిష్ఠానం వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. అయితే వారికి ఉన్న విషయం తెలిపేందుకు పార్టీ పెద్దలు కొత్త ఎత్తుగడ వేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేయించిన సర్వేల్లో మీ పరిస్థితి ఇది అంటూ తెలంగాణ భవన్ నుంచి ఆయా ఎమ్మెల్యేలకు లీక్‌లిస్తూ పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. సర్వే చేసి ఉన్న వాస్తవం తెలియజేయడంతోపాటు రాబో యే రోజుల్లో ఏఏ వ్యూహాలు పాటిస్తే విజయ తీరాలకు చేరుతారో స్పష్టం చేస్తామని, గతంలో తమ సంస్థ చేసిన సర్వే లు, వచ్చిన ఫలితాలు వివరిస్తూ ఏజెన్సీల నిర్వాహకులు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. కాగా ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సర్వే ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తున్నారు.. అయితే పూర్తి స్థాయి లో పల్లెపల్లెనా జల్లె డ పట్టి నివేదిక రూ పొందించాలంటే కనీ సం 25 రోజులు పడుతుందని ఏజెన్సీ నిర్వాహకులు స్పష్టం చేస్తున్నా ఎమ్మెల్యేలు వినిపించుకునే పరిస్థితి లేదు. ఆత్మీయ సమ్మేళనాలు, ప్లీనరీలు పూర్తిచేశాం. దీంతో గ్రౌం డ్ లెవల్‌లో పరిస్థితి కొంత మెరుగుపడింది. ఇప్పుడు సర్వే చేసుకుంటే ఫలితం కొంత ఆశాజనకంగా ఉంటుంది. అంతకంటే ముందు సర్వే చేసుకుంటే ఫెయిల్ మార్కులు వచ్చి అది అధిష్ఠానం దృష్టికి వెళితే మొత్తానికే మోసం అన్న యోచనలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇంతకాలం సర్వేలకు దూరంగా ఉన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో ఎక్కువ మందికి ఫీడ్‌బ్యాక్ ఇచ్చే వ్యవస్థ, సమాచారాన్ని నిల్వ చేసుకునే వ్యవస్థ, శాఖలవారీగా సమాచారం, కార్యాలయ నిర్వహణ వంటి జాగ్రత్తలు లేకపోవడం మూలంగా ఎన్నికల ముందు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్వే సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంటే తమ వారసులను ఎంపీ, ఎమ్మెల్యేగా రంగంలోకి దించాలనుకుంటున్న నేతలు వారి రాజకీయ భవిష్యత్ ఎలా ఉందో తెలుసుకోవడానికి సర్వేలను ఆశ్రయిస్తున్నారు.

రాష్ట్ర ఏజెన్సీలాగానే కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా రానున్న రోజుల్లో రాజకీయ పరిస్థితులపై అంచనా వేస్తున్నాయి. తాజా పరిస్థితులన్నీ ఏ విధంగా ఉన్నాయి, ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీకి ఎక్కడ వ్యతిరేకత ఉంది, ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలపై వివరాలు సేకరిస్తున్నాయి. వాటి నివేదికలను ఎప్పటికప్పు డు కేంద్రానికి నివేదిస్తున్నాయి. ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ తాజా పరిస్థితులను కూ డా అంచనా వేస్తున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ప్రైవేటు సంస్థలతోపాటు ఇం టెలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటున్నారు. ప్రతీ మండలంలో 30 శాంపిళ్ల చొప్పున ప్రతీ నెల, ప్రతీ నియోజకవర్గానికి సంబంధించి సేకరిస్తున్నారు. ఎన్నికలు సమీపించాక 10 రోజులకు ఒకసారి ఇంటెలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. అంశాలవారీగా ఫీడ్‌బ్యాక్ కావాల్సిన సందర్భంలో ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచ్) సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని సైతం తీసుకొచ్చే బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే అంశాలను పరిశీలిస్తున్నారు. 15రోజులకు ఒకసారి సర్వే రిపోర్టులను పార్టీలకు సర్వే ఏజెన్సీలు అందజేస్తున్నాయి. వాటి అనుగుణంగానే అన్నిపార్టీలు ముందుకు సాగుతున్నాయి.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం..!

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు




ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు...మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన , ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగ లుగుతామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం కాబట్టి ఎంత ఎక్కువ వేగంగా వెళ్ళినా ఒక రెండు మూడు నిమిషాల్లో ముందు మాత్రమే చేరుకోగలమని కానీ అది ఏదైనా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారీ పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయని కావున యువత వాహన వేగాని నియంత్రణతో నడపాలని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించనప్పుడు ఏ విధంగా అయితే చలనలు , శిక్షలు విధించడం జరుగుతుందో అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించి సరైన పద్ధతిలో వెళ్లే వారికి కూడా బహుమతులు ప్రధానం చేయడం ద్వారా ఇతరులు మోటివేట్ అయి ట్రాఫిక్ నియమాలు పాటిస్తారనే ఉద్దేశంతో రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజా ని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి,ఎన్జీవో ఓజా,టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం,ఆర్ ఎస్సై కృష్ణ, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)
చెబుతుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బస్సు డిపోల ముందర ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబరాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు కేటీఆర్ కోరారు. దీంతోపాటు ఒకటి రెండు రోజుల్లో అటు వీఆర్ఏల కుటుంబాలతోను, ఆర్టీసీ కార్మికులతోను ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇన్చార్జిలకు కేటీఆర్ సూచించారు. కేవలం ఉద్యోగుల పట్లనే కాకుండా రాష్ట్రంలో ఉన్న అనాథల అందరిని ఒక పాలసీ కిందకు తీసుకువచ్చి, వారి బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకునేలా తీసుకున్న నిర్ణయం కూడా అత్యంత మానవీయమైన పరిపాలన నిర్ణయం అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఇక రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్లకు విస్తరించేలా భారీ ప్రణాళికను ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎక్కడికక్కడ బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కేటీఆర్ సూచించారు. ముఖ్యంగా విస్తరణ తర్వాత మెట్రో అందుబాటులోకి వచ్చే నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా బలోపేతం అవుతుందని, నగర విస్తరణకు అనేక సానుకూల అంశాలు ఏర్పడతాయన్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మెట్రో విస్తరణ పూర్తి అయితే హైదరాబాద్ చుట్టుపక్కలున్న సుదూర ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయన్న విశ్వాసాన్ని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల వలన ఇబ్బందులు పాలైన ప్రజలకు ఉపశమనం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయంగా ప్రకటించిన 500 కోట్ల రూపాయలు ప్రజలకు ఉపయుక్తంగా ఉంటాయన్న విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పైన ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకి ప్రభుత్వ ఆలోచనలను తీసుకువెళ్లాలన్నారు.

# క్లారిఫికేషన్ ఇవ్వండి బిల్లులపై గవర్నర్ సమాధానం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :
తెలంగాణలో పెండింగ్ బిల్లుల వ్యవహారంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య గత కొద్దిరోజులుగా విభేదాలు కొనసాగుతునే ఉన్నాయి. పలు బిల్లులను గవర్నర్ పాస్ చేయలేదని తెలంగాణ సర్కార్ ఏకంగా సుప్రీంకోర్టును కూడా ఆశ్ర యించింది. మొత్తం 10 బిల్లులకు గాను.. గవర్నర్ కేవలం మూడు బిల్లులకు మాత్రమే ఆమోదం తెలిపారు. రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా.. మరో రెండు బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగారు.. మిగిలిన మూడు బిల్లుల్లో ఒక బిల్లును గవర్నర్ తమిళిసై తిరస్కరించింది. మరో రెండు బిల్లులపై అదనపు వివరణ కోసం తిరిగి తెలంగాణ సర్కార్ కే పంపించారు. దీంతో గవర్నర్ తీరుపై ప్రభుత్వం నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయితే, ఈ క్రమంలో తాజాగా పెండింగ్ బిల్లులపై గవర్నర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరికి వ్యతిరేఖం కాదు అని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లులను వెనక్కి పంపడంపై నా అభ్యంతరాలను క్లియర్ గా తెలిపాను అన్నారు. వెనక్కి పంపిన బిల్లులపై స్పీకర్ కు వివరాలు కావాలని అడిగాను.. మూడు బిల్లులకు నేను, ఆమోదం తెలిపాను అని గవర్నర్ అన్నారు. తెలంగాణ ప్రజలతోనే నేను ఉన్నాను అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. అకాల వర్షాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బందులు బాధకలిగించాయి. వరదల్లో చిక్కుకున్న ప్రజలను చూస్తుంటే బాధేస్తోంది అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ప్రభుత్వం మరింత మెరుగ్గా ప్రజలకు రక్షణగా ఉండాల్సింది. ప్రజాప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలి- రిమోట్ ఏరియా ప్రజలు చాలా సఫర్ అవుతున్నారు అని ఆమె పేర్కొన్నారు. వర్షాలపై కొన్ని రాజకీయ పార్టీలు నాకు మెమోరాండం ఇచ్చాయి.

హైదరాబాద్ జల్పల్లి ఏరియా వర్షాలు వల్ల పూర్తిగా ఎఫెక్ట్ అయింది.. నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉండాలి.. నేను ప్రభుత్వాన్ని నివేదిక అడిగాను- రాగానే కేంద్రానికి పంపుతా.. ఫ్లడ్ ఎఫెక్ట్ అయిన ప్రాంతాల్లో నేను త్వరలో పర్యటిస్తాను అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు.

# టెట్ నోటిఫికేషన్ విడుదల

## సెప్టెంబర్ 15న టెట్ పేపర్-1, పేపర్-2 పరీక్షలు
## ఆగస్టు 2వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు శుభవార్త చెప్పింది. ఈ మేరకు మంగళవారం టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 15న టెట్ పేపర్-1, పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఆగస్టు 2వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పేపర్-1 పరీక్షకు డీఈడీ, బీఈడీ అభ్యర్థులు ఇద్దరూ రాసుకునే అవకాశం కల్పించారు. బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు పేపర్-2తోపాటు పేపర్-1 పరీక్ష కూడా రాసుకోవచ్చు. కాగా, ఇటీవల జరిగిన సమావేశంలో టెట్ నిర్వహణకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఎస్సీఈఆర్టీ అధికారులు టెట్ నిర్వహణపై ప్రతిపాదనలు రూపొందించి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు అందజేశారు. ఆయా ప్రతిపాదనలను విద్యాశాఖ ఆమోదించగా, టెట్ నిర్వహణపై అధికారులు కసరత్తు చేసి నోటిఫికేషన్‌ను రిలీజ్ చేశారు.

ముఖ్యమైన తేదీలు
దరఖాస్తులు ప్రారంభం: ఆగస్టు 2
దరఖాస్తులకు చివరితేదీ: ఆగస్టు 16
రాతపరీక్ష: సెప్టెంబర్ 15
పేపర్-1: ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
పేపర్-2: మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, పరీక్ష ఫీజు: రూ.400
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో
వెబ్‌సైట్: ప్ధబిబిజూబ://బిబబివబి.ఞణణ.ణనీల.తిని

పోటీపడనున్న 2 లక్షల మందికిపైగా అభ్యర్థులు తాజా అంచనాల ప్రకారం రాష్టంలో 1.5 లక్షల డీఎడ్, 4.5 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులున్నారు. 2017 టీఆర్టీ నోటిఫికేషన్ ద్వారా 8,792 టీచర్ పోస్టులను భర్తీచేశారు.

గతంలో టెట్‌కు 7 సంవత్సరాల వ్యాలిడిటీ ఉండగా, రెండేండ్ల క్రితం టెట్ వ్యవధిని జీవితకాలం పొడిగించారు. పైగా గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు పోటీపడే అవకాశం డీఎడ్ వారికే ఇవ్వగా, ఇటీవలే బీఈడీ వారికి కూడా అవకాశం కల్పించారు. దీంతో గతంలో టెట్ క్వాలిఫై అయిన వారితో పాటు బీఈడీ అభ్యర్థులకు ఉపశమనం కలిగింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2 లక్షల మంది టెట్ క్వాలిఫై కానివారున్నారు. వీరే కాకుండా కొత్తగా బీఈడీ, డీఎడ్ పూర్తిచేసిన వారు మరో 20వేల వరకుంటారు. తాజా టెట్ నిర్వహణతో వీరందరికి మరోమారు పోటీపడే అవకాశం దక్కుతుంది.

# విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు

విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్రమంలో ఒక్కో మొక్కను నాటాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్, రాధిక దంపతులు,రోటరీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మంచాల కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు ఏవి ఎల్ ఎన్ చారి, ఎన్.రాజుహజరై దివ్యంగులకు వీల్ చైర్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను అవగాహన చేసుకుంటూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థినీ విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని విస్మరించకుండా సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు.అలాగేముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగం అభివృద్ధి కోసం చేస్తున్న కృషి గొప్పదన్నారు.ఆనంతరం కళాశాల ఆవరణలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ మున్సిపల్ కమిషనర్ జి అనిల్ కుమార్, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ వై. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్




జిల్లా కోఆర్డినేటర్ పడాల తిరుపతి, వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్,ఇతర వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్, మంచాల జయ, వసంత , వివిఎల్ ఎన్ చారి, కరీంనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్నం వేణుగోపాల్, సామాజిక కార్యకర్త ఉత్తూరి గంగాధర్ ,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలకు నో ఎంట్రీ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో సర్కారు పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలు అడుగు పెట్టకూడదని తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. ఈ మేరకే ఏ విద్యార్థి సంఘాన్ని కూడా బడులకు అనుమతించ వద్దంటూ డీఈఓలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏదైనా పాఠశాలలోకి ఏ విద్యార్థి సంఘం నాయకుడైనా వచ్చినట్లు రుజవు అయితే దానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లే పేర్కొన్నారు. ఒకవేళ విద్యార్థి సంఘం నేతలు స్కూలుకు వస్తే హెచ్ఎంకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులతో పాఠశాల విద్య డైరెక్టర్ దేవసేన ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థి సంఘాలను కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ కాన్ఫరెన్స్ జరిగినట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో విద్యా సంస్థలు కేంద్రంగా ఎలాంటి వ్యతిరేకత రాకుండా చూడాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకే పాఠశాల విద్య డైరెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ వర్గాలు వివరిస్తున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్స్, కేజీబీవీలకు ఈ నిబంధన వర్తిస్తుందని ఆమె తెలిపినట్లు డీఈఓలు స్పష్టం చేస్తున్నారు. స్వచ్ఛంధ సంస్థలు, పార్టీలు, వ్యక్తులు, విద్యా సంఘాలు ఎవరైనా సరే ముందుగా డీఈఓ అనుమతి తీసుకోవాలని ఆదేశాల్లో వెల్లడించారు. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇది అప్రజాస్వామికం అని, విద్యార్థి సమస్యలపై నినదించే హక్కు తీసివేయడం సరికాదని అంటున్నారు. మరోవైపు విద్యార్థి సంఘాలను అడ్డుకోవడం చాలా కష్టం అని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. వారిని అడ్డుకోవడం ఎలా సాధ్యమవుతుందంటూ ప్రశ్నించారు. ఇప్పటికి ఇప్పుడు నిర్బంధం విధిస్తే వారి నుంచి ప్రతిఘటన వస్తుందని.. పోలీసులు జోక్యం చేసుకుంటే మరిన్ని సమస్యలు ఏర్పడతాయని చెప్పుకొచ్చారు.

# అప్పు తీర్చలేదని ఇంటికి తాళం

**ఇచ్చోడ - ప్రభాత సూర్యుడు :** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మా గ్రామంలో అమానుషం జరిగింది. గ్రామంలో రాజేందర్ నుండి తాటి శ్రీనివాస్ అనే వ్యక్తి 24 వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు. ఎంత అడిగినా అప్పు తిరిగి ఇవ్వకపోవడంతో రాజేందర్ సర్పంచ్ భర్తను ఆశ్రయించాడు. దీంతో ఇద్దరి మధ్య పంచాయతీ నిర్వహించాడు సర్పంచ్ భర్త. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని ఇంటికి తాళం వేయించాలని సర్పంచ్ భర్త పంచాయితీ తీర్పు చెప్పాడు. 24 వేల రూపాయలు బాకీ తిరిగి చెల్లించలేదని ఇంటికి తాళం వేయించారు. దీంతో రాత్రంతా ఆరుబయట చిమ్మ చీకటిలో శ్రీనివాస్ కుటుంబం నిద్రించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకుని తాళం తెరిపించారు.

# తల్లీకొడుకుల దారుణ హత్య

**సత్తుపల్లి - ప్రభాత సూర్యుడు :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో దారుణం జరిగింది. దుండగులు తల్లి కొడుకుల గొంతుకోసి హతమార్చిన ఘటన కలకలం రేపింది. రక్తం మడుగులో తల్లి కొడుకు మృతదేహాలు వుండడం స్థానికులు గమనించారు. ఇంట్లో తల్లీ, కొడుకులే ఇంట్లో ఉంటారు. మృతులు తల్లి రాయల తులశమ్మ (75), కొడుకు రాయల సత్యనారయణ(50) గా గుర్తించారు. రాయల సత్యనారాయణ ఆలియాస్ చంటి వికలాంగుడు. రాత్రే హత్య జరిగి ఉంటుదని అనుమానిస్తున్నారు. సత్తుపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ధర్యాప్తు చేపట్టారు.



# స్వల్పంగా తగ్గిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర



**న్యూఢిల్లీ ప్రభాత సూర్యుడు :** వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర స్వల్పంగా తగ్గింది. దేశీయ చమురు కంపెనీలు 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.99.75 మేర తగ్గించాయి. తగ్గిన ధరలు నేటినుంచే అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. అయితే గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పూ లేదు. చివరిసారిగా ఈ ఏడాది మార్చి 1న వంటగ్యాస్ సిండర్ ధరల్లో మార్పులు చోటుచేసు కున్నాయి. ప్రస్తుతం 14 కిలోల డొమెస్టిక్ సిలిండర్ హైదరాబాద్‌లో రూ.1155కు లభిస్తున్నది.తాగా తగ్గిన ధరలతో ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1680కు చేరింది. కోల్‌కతాలో రూ.1802.50, ముంబైలో రూ.1640.50, చెన్నైలో రూ.1852.50గా ఉన్నది. కాగా, జూలై నెల ఆరంభంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.7 మేర పెరిగిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం

### జూబ్లీహిల్స్, మణికొండ, పంజాగుట్టలో అధికారుల సోదాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి జూబ్లీహిల్స్, మణికొండ, పంజాగుట్టలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. 15 బృందాలుగా విడిపోయిన ఈడీ అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త మాలినేని సాబశివరావు ఇంటితోపాటు పలువురి ఇండ్లలో సోదాలు చేస్తున్నారు.మాలినేని సాంబశివరావు ట్రాన్స్ ట్రై పవర్ ప్రాజెక్ట్, టెక్నో యూనిట్‌ట్రాన్స్ టెక్, కాకతీయ క్రిస్టల్ పవర్ లిమిటెడ్, ట్రాన్స్ ట్రై రోడ్డు ప్రాజెక్ట్‌లకు సాంబశివరావు డైరెక్టర్‌గా ఉన్నారు. అయితే బ్యాంక్‌ల నుంచి తీసకున్న రుణాలను ఈ సంస్థలు ఎగ్గొటినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై ఈడీ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

# వరద నష్టాలపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల నష్టంపై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉన్నత న్యాయస్థానంలో డాక్టర్ చెరుకు సుధాకర్ పిటిషన్ దాఖలు చేశారు. వర్షాలకు 41 మంది మృతి, 1.59లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. పలు మరణాలను నివేదికలో ప్రస్తావించలేదని న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదు అని న్యాయవాది ఆరోపించారు. రాష్ట్రంలో విషజ్వరాల నియంత్రణ కోసం తగిన చర్యలు చేపట్టడం లేదని లాయర్ అన్నాడు.


రెండు రోజుల్లో మరిన్ని వివరాలతో మరో నివేదిక ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం తరపున లాయర్ పేర్కొన్నారు. విషజ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గల్లంతైన వారిని గుర్తించేందుకు తీసుకున్న చర్యలు తెలపాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉన్నత న్యాయస్థానం చెప్పింది. భూపాలపల్లి జిల్లాలోని మృతుల వివరాలు కూడా వెల్లడించాలని వెల్లడించింది. షెల్టర్లు, ఇతర సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్లు ఇచ్చారా లేదా అనేది నివేదించాలని హైకోర్టు తెలిపింది.విద్యుత్, ఇంటర్నెట్, ఫోన్ వంటి వ్యవస్థల పునరుద్ధరణ చర్యలు గురించి వివరించాలని హైకోర్టు తెలిపింది. వరద బాధితులకు మనోధైర్యం ఇచ్చేందుకు తీసుకున్న చర్యలు..

కడెం ప్రాజెక్టు పరిసర ప్రజల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. భారీ వర్షాలు, వరదల నష్టంపై విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి వెల్లడించారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు షాక్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

లంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పిన మరుసటి రోజే.. ప్రయాణికులకు షాకిచ్చింది ఆర్టీసీ.. సిటీలో డే పాస్ ధరలు పెంచేసింది.. ఇప్పటి వరకు డే పాస్ ధర రూ.100గా ఉండగా.. ఇవాల్టి నుంచి డే పాస్ ధర రూ.120కు పెంచింది టీఎస్ఆర్టీసీ.. ఆర్టీసీని తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేస్తామంటూ ప్రకటించిన మరుసటి రోజే డేపాస్ ధరలను పెంచేశారు.. ఇక, గతంలో మహిళలు, సీనియర్ సిటిజన్స్ కు 80 రూపాయలున్న డే పాస్ ఇప్పడు 100 రూపాయలకు పెరిగింది.. అయితే, రూ.80 , రూ. 100గా ఉన్నప్పుడు డే పాస్ కు ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు.. 120 రూపాయలు డే పాస్ సమయంలో రోజుకీ 25 వేలు మాత్రమే అమ్ముడు అవుతున్నాయని.. అదే 80 రూపాయల డే పాస్ సమయంలో రోజుకీ 40 వేల వరకు అమ్మకాలు జరిగాయని చెబుతున్నారు సంబంధిత అధికారులు.. మళ్లీ పెరిగిన టికెట్ ధరలతో బాదుడు మొదలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రయాణికులు.గతంలో టీ-24 టికెట్ ధర సాధారణ ప్రయాణికులకు రూ.100 ఉండేది. పర్యాటకులు కూడా ఈ ధరలతో నగరం మొత్తం తిరిగారు. సీనియర్ సిటిజన్లకు రూ.80కే అందించారు.. ఆ తర్వాత పాత ధరలనే అమలు చేసి రూ.100కి పెంచారు. తాజాగా ఆ



ధరలను మళ్లీ రూ. 120కి పెంచారు.. పెరిగిన ధరలు నేటి నుంచి అమలులోకి వచ్చాయి.. గ్రేటర్ పరిధిలో రోజుకు 20 వేల మంది ప్రయాణికులు టీ-24 టికెట్‌ను వినియోగిస్తున్నారని టీఎస్ ఆర్టీసీ అధికారులు తెలిపారు. నగరంలోని రెండు, మూడు ప్రాంతాలకు వెళ్లే వారు ఈ టికెట్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు క్యాబినెట్ మీటింగ్ లో చర్చించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకుగాను అధికారులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. 43, 373 మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కీలక నిర్ణం తీసుకుందని సోమవారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి కేటీఆర్ వెల్లడించిన విషయం విదితమే.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 'లోకమాన్య' జాతీయ పురస్కారం ప్రదానం



**పుణే - ప్రభాత సూర్యుడు :** 'లోకమాన్య' బాల గంగాధర్ తిలక్ ఘనతను ప్రజలే గుర్తించారని, ఆయనకు 'లోకమాన్య' బిరుదును ఇచ్చారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారాన్ని స్వీకరించడం తనకు మధుర జ్ఞాపకమని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుడు తిలక్ 103వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మోదీకి మంగళవారం ఈ పుర స్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష కూటమిలో కీలక నేత, ఎన్‌సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ హాజరవడం చర్చనీ యాంశంగా మారింది.లోకమాన్య తిలక్ స్మారక్ మందిర్ ట్రస్ట్ మోదీకి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శరద్ పవార్ హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ కూడా వేదికపై ఆసీనులయ్యారు. శరద్ పవార్, మోదీ ఎంతో ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఇటీవల ఎన్‌సీపీలో చీలిక వచ్చిన తర్వాత వీరిద్దరూ ఒకే వేదికపైకి రావడం ఇదే తొలిసారి. ఇది ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పక్షాలకు రుచించడం లేదు.

# బ్యాక్ టూ గవర్నర్..

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గవర్నర్ అమోదం లభించని బిల్లుల విషయంలో ముందుకే వెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుల్ని ప్రవేశపెట్టి వాటిని మళ్లీ గవర్నర్ అమోదం కోసం పంపాలని మంత్రి మండలిలో నిర్ణయించారు. గవర్నర్ అమోదం పొందని బిల్లులపై ముందుకే వెళ్లాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ శాసనసభతో పాటు శాసన మండలి అమోదించిన బిల్లులను పలు కారణాలతో గవర్నర్ తమిళ సై తిప్పి పంపారు. శాసన సభ అమోదించిన బిల్లుల్ని పాస్ చేయకుండా గవర్నర్ వద్దే అట్టి పెట్టుకోవడంపై గతంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారంలో చివరి నిమిషంలో గవర్నర్ పెండింగ్ బిల్లులను అమోదించి మరికొన్నింటిపై న్యాయసమీక్షకు పంపుతున్నట్లు ప్రకటించారు. ఒకటి రెండు బిల్లులు అసలు గవర్నర్ కార్యాలయానికి రాలేదని వివరణ ఇచ్చారు. ఈ వివాదం సద్దుమణిగిందనుకుంటే గవర్నర్ కార్యాలయం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో కొన్నింటిని అమోదించకుండా అలాగే అట్టిపెట్టుకోవడంపై ప్రభుత్వం అసంతృప్తిగా ఉంది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రుచించలేదు. నిర్ణీత వ్యవధిలోగా బిల్లులు గవర్నర్ అమోదం పొందకపోవడంతో చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీ లిస్తోంది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో రెండింటిని మళ్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని మంత్రి మండలిలో సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి మండలి సోమవారం ఆమోదించింది. తెలంగాణ పట్టణ స్థానిక సంస్థల చైర్మన్లు, మేయర్లపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేందుకు నిర్దేశించిన గడువును మూడేండ్ల నుంచి నాలుగేళ్లకు పెంచాలనే బిల్లుతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.ఇప్పటికే శాసన సభ, మండలి ఆమోదించిన ఈ రెండు బిల్లులను చాలా కాలం క్రితమే గవర్నర్ ఆమోదం కోసం పంపారు. అయినా వాటికి మోక్షం లభించకపోవడంతో మరోసారి అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించి పంపిన బిల్లులను గవర్నర్ తిరస్కరించడంపై మంత్రి మండలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాజ్యాంగాన్ని, చట్టసభలను అపహాస్యం చేసేలా గవర్నర్ వ్యవస్థను కేంద్రం వాడుకుంటోందని మంత్రి మండలి సమావేశంలో విమర్శించినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య ప్రభుత్వాల నిర్ణయాలను అవమానించేలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారని తెలంగాణ మంత్రి మండలి పేర్కొంది. గవర్నర్ తిప్పి పంపిన పురపాలక, పంచాయతీరాజ్, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ బిల్లులను మళ్లీ శాసనసభ, మండలిలో ప్రవేశపెట్టి ఆమోదించి పంపుదాం. రెండోసారి పంపిన బిల్లులను విధిగా గవర్నర్ ఆమోదించాల్సి ఉందని మంత్రిమండలి సమావేశంలో సీఎం పేర్కొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215